జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## స్టేట్ రౌండప్
STATE ROUNDUP
సోమవారం | 04 | ఆగస్టు | 2025 | పేజీలు: 08

ముస్లింల ఖబరస్థాన్ సమస్య
## పరిష్కారానికి కృషి చేస్తాను..
సనత్ నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్ యాదవ్
2






## తెలంగాణలో వచ్చే స్థానిక సంస్థల్లో బీజేపీ జెండా
# ఎగరడం ఖాయం



కేంద్ర ప్రభుత్వం ఏర్పడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

11ఏళ్లలో చేసిన పనులను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపుకోసం కృషి చేయాలి

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు

**మొయినాబాద్, ఆగస్టు03 (ప్రజా జ్యోతి):** తెలంగాణలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరడం ఖాయమని.. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం చేపడుతున్నాం సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని గత 11 ఏళ్లలో చేసిన పనులను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు కోసం కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు పేర్కొన్నారు. గ్రామ సౌభాగ్యం బీజేపీతోనే సాధ్యం అనే పేరుతో ఇంటికి ఇంటికి కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించే కార్యక్రమంలో భాగంగా ఆయన ..మిగతా 2లో

## శరీరదారుఢ్యం, మానసికోల్లాసానికి ఉపయోగపడతాయి
కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్





**సికింద్రాబాద్/తిరుమలగిరి ఆగస్టు 3 (ప్రజా జ్యోతి):** వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు నిత్యం క్రీడలు, వ్యాయామాల్లో పాల్గొంటుండాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ సూచించారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలోని జింఖానా క్రీడా మైదానంలో మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సారథ్యంలో నిర్వహిస్తున్న ఎంఎఎ ఆఫ్ సీజన్ తెలంగాణ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. క్రీడల వలన శరీర దారుఢ్యం ..మిగతా 2లో



## స్లాబ్ వేసిన ఆనందంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు

సొంత ఇంటి కళ నెరవేరిందని లబ్ధిదారుల ఆనందం

తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన

మహేశ్వరం ఇంచార్జి కిచెన్న గారి లక్ష్మారెడ్డి

వర్కింగ్ ప్రెసిడెంట్ కోరుప్రోలు రాణా ప్రతాప్ రెడ్డి

4

## నేరాలు నియంత్రించడంలో సీసీ కెమెరాల ముఖ్యపాత్ర
సాయి నగర్ కాలనీలో సీసీ కెమెరాలను ప్రారంభించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**మహేశ్వరం, ఆగస్టు 03,(ప్రజా జ్యోతి):** నేరాలు నియంత్రించడంలో సీసీ కెమెరాలు ముఖ్య పాత్ర పోషిస్తుందని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మొదటి డివిజన్ సాయి నగర్ కాలనీలో 22 సీసీ కెమెరాలను మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, “ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని చెప్పవచ్చు మీ గ్రామంలో శాంతి భద్రతల పరిరక్షణకు ఇవి ఎంతో దోహదపడతాయి. ప్రతి కాలనీ, ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలు ముందుకు రావాలి” అని అన్నారు. ఈ కార్యక్రమంలో మొదటి డివిజన్ మాజీ కార్పొరేటర్ పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి ..మిగతా 2లో

## ముస్లింల ఖబరస్థాన్ సమస్య పరిష్కారానికి కృషి చేస్తాను..

**సనత్ నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్ యాదవ్**



**తిరుమలగిరి/సికింద్రాబాద్ ఆగస్టు 3 (ప్రజాజ్యోతి):** సనత్ నగర్ లోని ముస్లీంల ఖబరస్థాన్ సమస్య పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని మాజీమంత్రి సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హామీ ఇచ్చారు.ఆదివారం సనత్ నగర్ కు చెందిన పలు మసీదు కమిటీల ప్రతినిధులు,ముస్లీం మత పెద్దలు వెస్ట్ మారేడ్ పల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ను కలిసి తమ సమస్యలు వివరించారు.ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేతో మాట్లాడుతు తమకు ఖబరస్థాన్ లేకపోవడం వలన ఎవరైనా మరణిస్తే అంత్యక్రియలు (ఖననం)చేయడానికి స్థలం లేక ఇబ్బందులు పడుతున్నామని,సుదూర ప్రాంతాల్లోని ఖబరస్థాన్ లకు తీసుకెళ్లడం జరుగుతుందని వివరించారు.తమ ప్రాంతంలో స్థలంలేని కారణంగా బేగంపేటలోని ఓల్డ్ కస్టమ్ బస్తీలోని ఖబరస్థాన్ లో ఖననం నిర్వహించేలా అక్కడి కమిటీని ఒప్పించేందుకు చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు సనత్ నగర్ లో ఖబరస్థాన్ ఏర్పాటు చేసేందుకు ప్రయత్నం చేసానని,కానీ అందుకు అవసరమైన స్థలం అందుబాటులో లేదని వివరించారు.ఓల్డ్ కస్టమ్ వాసులు కూడా ఖబరస్థాన్ కోసం ఎన్నో సంవత్సరాలు అనేక ఇబ్బందులు పడ్డారని తెలిపారు.గత 60సంవత్సరాల నుండి ప్రతి ఎన్నికలలో ఖబరస్థాన్ ఏర్పాటును హామీగా చేసుకున్నారే తప్ప సమస్య పరిష్కరించలేదని అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నాటి ముఖ్యమంత్రి కెసిఆర్,మంత్రి కెటిఆర్ సహకారంతో స్థలం కేటాయించడంతో పాటు అభివృద్ధి పనుల కోసం 3కోట్ల రూపాయలు మంజూరు చేయించి ఎన్నో సంవత్సరాల సమస్యను పరిష్కరించిన విషయం వివరించారు.త్వరలోనే ఓల్డ్ కస్టమ్ ఖబరస్థాన్ కమిటీ ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఎమ్మెల్యేను కలిసిన వారిలో మసీదు కమిటీ అధ్యక్షులు మహ్మద్, నోమాన్, మాజిద్, యాకూబ్,రహీం,జమీర్,షంషేర్ తదితరులు ఉన్నారు.

## నేరాలు నియంత్రించడంలో సీసీ కెమెరాల ముఖ్య పాత్ర





**మొదటి పేజీ తరువాయి...**

పెద్దబావి ఆనంద్ రెడ్డి, సూర్ణ గంటి అర్జున్, లిక్కి కృష్ణారెడ్డి, ఏనుగు రామిరెడ్డి, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు రామిడి రామిరెడ్డి, కాలనీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, పుట్టకళ్ల సంతోష్, అసోసియేషన్ సభ్యులు శ్రీనివాస్, వెంకటేష్, యశ్వంత్, శంకర్, సురేష్, నరసింహ, భాస్కర్, డివిజన్ అధ్యక్షుడు అశోక చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో వచ్చే స్థానిక సంస్థల్లో బీజేపీ జెండా ఎగరడం ఖాయం

**మొదటి పేజీ తరువాయి...**

రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం శ్రీరామ్ నగర్ గ్రామంలో ఆదివారం పర్యటించారు. ముందుగా హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామంలో తిరుగుతూ మోడీ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు.అదే విధంగా ఆరు గ్యారంటీల హామీ తో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక పాలనపై ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయని అందరూ సిద్ధంగా ఉండాలని చెప్పారు. జిల్లా పరిషత్, కార్పొరేషన్, చైర్మన్, జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ పదవుల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. మళ్లీ శ్రీరాం నగర్ గ్రామానికి రావడం జరుగుతుందని... అప్పుడు బీజేపీ బెడ్డులే ప్రజాప్రతినిధులుగా కనిపించాలని ఈ సందర్భంగా చెప్పారు. గత 11 ఏళ్లలో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజల అభ్యున్నతికి పాటుపడిందని వీటిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని చెప్పారు. ప్రధానిగా మోడీ ఉండడం వల్లనే దేశం ఎంతో ప్రశాంతంగా




అందరూ సంతోషంగా ఉన్నారన్నారు. గడపగడపకు బీజేపీని తీసుకువెళ్లానని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే రత్నం, జిల్లా ఎన్నికల కన్వీనర్ అందె శ్రీరాములు, అంజన్ కుమార్ గౌడ్, కంజర్ల ప్రకాష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సన్ వెల్లి ప్రభాకర్ రెడ్డి, జిల్లా ప్రభారి డాక్టర్ పాపారావు, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్, ఓబీసీ జిల్లా కన్వీనర్ ఎల్లని వెంకటేష్ గౌడ్, మధుసూదన్ రెడ్డి, బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు చంద్ర శేఖర్ రెడ్డి, శ్రీకాంత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## శరీరదారుఢ్యం, మానసికోల్లాసానికి ఉపయోగపడతాయి

**మొదటి పేజీ తరువాయి...**

పెంపొందడమే కాకుండా మానసిక ఉల్లాసానికి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. 30సంవత్సరాలు పైబడిన పురుషులు,మహిళలకు నిర్వహించే ఈ పోటీలలో పాల్గొనడానికి వచ్చిన క్రీడాకారులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు.క్రీడలకు వయసుతో సంబంధం లేదని ఆరోగ్యవంతమైన జీవితానికి క్రీడల వలన ఎంతో మేలు జరుగుతుందని,అదేవిదంగా క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరిక ఆరోగ్యం,క్రీడా స్ఫూర్తి పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు.అనంతరం పలు క్రీడాంశాల్లో గెలుపొందిన పలువురు క్రీడాకారులకు ఆయన మెడల్స్ ప్రధానం చేశారు.ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్న నిర్వాహకులకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ క్రీడా పోటీలకు తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాల క్రీడాకారులు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో మాస్టర్ అథ్లెటిక్స్





అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మర్రి లక్ష్మణ్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ యం దేవేందర్ రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి రాగీరు ప్రభుకుమార్ గౌడ్,కంటోన్మెంట్ బోర్డు మాజీ వైస్ ప్రెసిడెంట్ జంపన ప్రతాప్,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**బోనాల ఉత్సవాలలో ఎమ్మెల్యే**

శ్రావణ మాస బోనాల సందర్భంగా ఎమ్మెల్యే సికింద్రాబాద్ అడ్డగుట్టలోని మరాఠా బస్తీ,మెహంగార్ బస్తీలలోని ఉప్పలమ్మ తల్లి దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొని అమ్మవార్లను దర్శించుకుని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు.అదేవిధంగా 3వ వార్డులోని అన్నానగర్ పోచమ్మ దేవాలయం,2వ వార్డు రసూల్ పురాలోని ఇందిరమ్మ నగర్ శ్రీ మహంకాళి బీరప్ప బుగ్గ పోచమ్మ దేవాలయాల బోనాల ఉత్సవాలలో పాల్గొని పూజలు చేశారు.

# 15లక్షలతో భూగర్భ డ్రైనేజీ పనులు ప్రారంభం



తిరుమలగిరి/సికింద్రాబాద్ ఆగస్టు 3(ప్రజాజ్యోతి) కంటోన్మెంట్ బోర్డు 6వ వార్డులోని చంద్రగిరి కాలనీ ఫేజ్ 1లో15లక్షల నిధులతో భూగర్భ డ్రైనేజ్ నిర్మాణ పనులను కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సివిలియన్ సభ్యురాలు బానుక నర్మద ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతు గత 12సంవత్సరాలుగా తమ వార్డు ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని,ఆమె ఉపాధ్యక్షులుగా పనిచేసిన కాలంలో నిర్మించిన డ్రైనేజీలు రోడ్లు పూర్తిగా పాడైపోయాయని మళ్లీ తిరిగి ఆమె హయాంలోనే వార్డులో అభివృద్ధి పనులు మొదలయ్యాయని కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బోర్డు సభ్యురాలు మాట్లాడుతు ఎంపి ఈటెల రాజేందర్ సహకారంతో కంటోన్మెంట్ పరిధిలోని ప్రతివార్డును మరింత అభివృద్ధి గతంలో ముందుకు తీసుకు వెళ్తామని ఆమె పేర్కొన్నారు. తాను ప్రాతినిధ్యం వహించిన స్వంత వార్డులో అభివృద్ధి పనులు చేపట్టడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని,వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తు ముందుకు తీసుకెళ్తానని ఆమె హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి వార్డు అధ్యక్షులు ప్రతీక్ జైన్,నాయకులు బాణాల శ్రీనివాస్ రెడ్డి,కాలనీవాసులు గోపాల కృష్ణ,శివ కుమార్ ,మూర్తి,రమేష్, ప్రసాద్,నారాయణ,రవి,పరశురాం,నరేందర్,రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వృద్ధుడు మృతి.

తిరుమలగిరి/సికింద్రాబాద్ ఆగస్టు 3 (ప్రజాజ్యోతి) గత నెల 29న మధ్యాహ్నం బోవెన్‌పల్లి బస్ స్టాప్‌లో నేషనల్ టీ పాయింట్ హోటల్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో సుమారు 64సంవత్సరాల వయస్సు గల గుర్తుతెలియని వృద్ధుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతు ఆదివారం మృతి చెందినట్లు బోయినపల్లి ఎస్ఐ శివశంకర్ తెలిపారు.ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మృతుడు నేషనల్ టీ పాయింట్ హోటల్ నుండి బోవెన్‌పల్లి బస్ స్టాప్ ఎదురుగా రోడ్డు దాటుతుండగా ఈ ప్రమాదం జరిగిందని,న్యూ బోయిన్‌పల్లి ఎక్స్ రోడ్ నుండి సేఫ్ ఎక్స్‌ప్రెస్ రోడ్డు వైపు వెళుతున్న హీరో హోండా స్ప్లెండర్(కెఎ38 డబ్ల్యు4873)అనే ద్విచక్ర వాహనం అతివేగంగా వచ్చి గుర్తు తెలియని వృద్ధుడిని ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో వృద్ధుడు కిందపడి తలకు తీవ్ర గాయాలు కాగా రక్తస్రావం



జరగడంతో వెంటనే చికిత్స కోసం అతన్ని సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.ఈనెల 3న డ్యూటీ డాక్టర్ రోడ్డు ప్రమాదానికి గురైన గుర్తు తెలియని వృద్ధుడు చికిత్స పొందుతు మృతి చెందినట్లు తెలియజేశారు.కాగా పోలీస్ విచారణలో బైక్ నడుపుతున్న వ్యక్తి కర్ణాటక రాష్ట్రం బీదర్ కు చెందిన డి ఆకాష్ అని గుర్తించినట్లు తెలిపారు.ఈ మేరకు ప్రమాదం జరిగిన రోజు విధుల్లో ఉన్న బ్లూ కోట్ కానిస్టేబుల్ సి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

# అంత్యక్రియల కోసం ఆర్సీ గౌడ్ 5వేల ఆర్థిక సహాయం

తాండూర్ ఆగస్టు 3ప్రజా జ్యోతి :- తాండూర్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన వెంకటమ్మ అనే మహిళా మృతి చెందారు. ఇట్టి విషయం తెలుసుకున బీ.ఆర్.ఎస్ పార్టీ తాండూర్ మండల బీసి సెల్ అధ్యక్షుడు ఆర్.సి గౌడ్ మృతురాలీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తు తన వంతు సహాయంగా మృతురాలు వెంకటమ్మ అంత్యక్రియల కోసం రూ 5000 వేల రూపాయలు అందించడం జరిగిందని ఆర్.సి గౌడ్ యువ సేన సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్కాపూర్ గ్రామంలోని పేదలకు ఎలాంటి ఆపదలు వచ్చినా ముందుండి సహాయం అందించే ఒకే ఒక నాయకుడు ఆర్సీ గౌడ్ అని గుర్తు చేశారు.



తాను అందుబాటులో లేకపోయిన కూడ గ్రామానికి చెందిన యువనాకుడు జగదీష్ గౌడ్ ద్వారా మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించే విధంగా సూచనలు చేశారని చెప్పారు.ఇట్టి కార్యక్రమంలో యువ నాయకుడు బోయిని రమేష్, ఎన్ రమేష్, ఎస్ వెంకటప్ప, ఆర్.సీ గౌడ్ యువసేన సభ్యులు, మృతురాలి బంధువులు కుటుంబ సభ్యులు ఉన్నారు.

# పరిగిలో ఘనంగా స్నేహితుల దినోత్సవం..

## కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్న పూర్వ విద్యార్థులు





పరిగి, ఆగష్టు 03 (ప్రజాజ్యోతి) :వికారాబాద్ జిల్లాపరిగి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నెంబర్ 2 ఆవరణలో ఆదివారం 2002- 2003 సంవత్సరం 10వ తరగతి పూర్వ విద్యార్థులు స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. అందరూ కలిసి కేక్ కట్ చేసి స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ఒకరినొకరు యోగక్షేమాలు తెలుసుకున్నారు. అందరం కలిసి మెలిసి కష్టకాలంలో ఉన్న స్నేహితులకు అండగా నిలువాలని నిర్ణాయించుకున్నారు. తమ బ్యాచ్ తరపున గత కోన్ని రోజుల నుండి వివిధ సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించమన్నారు. తర్వలో కూడా మరిన్ని సేవ కార్యక్రమాలు నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నామని వారు తెలియజేశారు. ఫ్రెండ్షిప్ బ్యాండ్స్ చేతులకు వేసుకోని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు రాజశేఖర్, శ్రీనివాస్, పర్షమోని బాబులను పలువురు స్నేహితులు శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రాజశేఖర్, శ్రీనివాస్, మల్లేష్, సందీప్, బాబా, ప్రవీణ్, బాబు, నరేష్, రవి, నరసింహ, వెంకటేష్, చిమ్నా, హన్ను, వెంకటేష్, ఖయ్యూం, సురేష్, బిచ్చయ్య యూనూష్, యాదయ్య, మీరా హుస్సేన్, రాజు, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

# యలల మాజీ ఎంపీపీ బాలేశ్వర గుప్తకు ఉత్తమ అవార్డు పరిష్కరించిన రాష్ట్ర ప్రభుత్వం



యాలాల్ ఆగస్టు 3 ప్రజా జ్యోతి వికారాబాద్ జిల్లా యాలాల మండలం యాలాల మాజీ ఎంపీపీ టీ బాలేశ్వర్ గుప్తకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ సేవలు అందించినందుకు గుర్తించి అవార్డును అందించడం జరిగింది. హైదరాబాద్ లో చిక్కడపల్లిలో నిర్వహించిన సాంస్కృతిక సినీ రంగాలలో తోపాటు వివిధ కళాకారులకు సేవ కార్యక్రమంలో పాల్గొన్న వ్యక్తులకు ఈ అవార్డులను ప్రధానం చేశారు ఈ వార్డుల కార్యక్రమంలో తొమ్మిది రాష్ట్రాలకు సంబంధించిన పలువురు ప్రముఖులు హాజరు కావడం జరిగింది రుద్రరాజు పద్మరాజు ఎమ్మెల్సీ సినిమా రంగ ప్రముఖులు శివాజీ రాజ్ జనార్ధన్ రావు పాల్గొని ఈ అవార్డులు చేశారు ధారా లక్ష్మణ్ సభాధ్యక్షులుగా నిర్వహించి వీరి ఆధ్వర్యంలో ఉత్తమ సేవ రంగంలో బాలేశ్వర గుప్తకు అవార్డును సత్కరించి సన్మానించారు ఈ సందర్భంగా బాలేశ్వర గుప్త అభిమానులు ఎంతో ఆనందాన్ని సంతోషాన్ని వ్యక్తం చేశారు ఇటువంటి అవార్డులు రానున్న రోజులలో మరెన్నో అందుకోవాలని ఆశిస్తున్నట్లు వారు తెలిపారు

## పాపన్న గౌడ్ జయంతి జాతీయ వారోత్సవాలను జయప్రదం చేద్దాం

నిమ్మగూడెం సుధీర్ గౌడ్ ఆధ్వర్యం లో పోస్టర్ ఆవిష్కరణ

ఆల్ ఇండియా జాతీయ అధ్యక్షుడు వట్టికూటి రామారావు



**మహేశ్వరం, ఆగస్టు 03,(ప్రజా జ్యోతి)** శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహరాజ్ 375 వ జయంతి జాతీయ వారోత్సవాలను రవీంద్రభారతిలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని మహేశ్వరంలో మండల అధ్యక్షుడు నిమ్మగూడెం సుధీర్ గౌడ్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణలో ముఖ్యఅతిథిగా ఆల్ ఇండియా జాతీయ అధ్యక్షులు వట్టికూటి రామారావు గౌడ్, తెలంగాణ స్టేట్ కార్యదర్శి పులిమామిడి సురేష్ గౌడ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా యూత్ ప్రెసిడెంట్ కొండా రాజేష్ గౌడ్ ,అనేగోని మచ్చేందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, కట్ట రాజేష్ గౌడ్, పులిమామిడి శ్రీనివాస్ గౌడ్, బాపిరాజు గౌడ్, కట్కూరి వరుణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# స్లాబ్ వేసిన ఆనందంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు

సొంత ఇంటి కళ నెరవేరిందని లబ్ధిదారుల ఆనందం

తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన

మహేశ్వరం ఇంచార్జి కిచెన్న గారి లక్ష్మారెడ్డి

వర్కింగ్ ప్రెసిడెంట్ కోరుప్రోలు రాణా ప్రతాప్ రెడ్డి

మాజీ యూత్ అధ్యక్షులు డీల్లి శ్రీధర్ ముదిరాజ్



**మహేశ్వరం, ఆగస్టు 03,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రం లేమూర్ గ్రామం లో మంచాల. శంకరమ్మ నిరుపేద కుటుంబం వారికీ నియోజకవర్గం ఇంచార్జి కిచెన్న గారి లక్ష్మారెడ్డి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కోరుప్రోలు రాణా ప్రతాప్ రెడ్డి , మాజీ యూత్ అధ్యక్షులు డీల్లి శ్రీధర్ ముదిరాజ్ వారి ఇల్లు వాకబు చేసి గుర్తించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్బంగా శంకరమ్మ మాట్లాడుతూ సొంత ఇంటి కళ సకరమైన వేల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేయడం జరిగింది. మేము కూలి పనులు చేసుకొని బతకొటోళ్ళం మాకు ఇల్లు వచ్చినందుకు అదృష్టవంతుళ్ళమని అన్నారు. పూరిగుడిసెల్లో కాలం వెళ్లదీసిన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు రావడం ఎన్నో ఏళ్ల సొంతింటి కల నెరవేరిందంటూ లబ్ధిదారుల హర్షం వ్యక్తం చేశారు. క్రమం తప్పకుండా బిల్లులు అందుతున్నాయని సంతోషంగా తెలిపారు. ఆత్మ గౌరవంతో బ్రతికేలా సొంత ఇల్లు ఇస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి జేజేలు పలికారు. ఈ కార్యక్రమం లో లేమూర్ ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు మూల ఇంద్రారెడ్డి, మహమ్మద్. రహీమ్, గూడూరు మధుకర్ రెడ్డి, ఎలుక కరుణాకర్ రెడ్డి,చిన్నగాళ్ల రాజ భూషణం, కోమటి శ్రీనివాస్,మంచాల యాదయ్య మంచాల స్వామి, పీటర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పట్లోళ్ల ధనుష్ రెడ్డి జన్మదిన వేడుకలు



**చేవెళ్ల ఆగస్టు 03(ప్రజా జ్యోతి):** బీజేవైఎం నాయకులు పట్లోళ్ల ధనుష్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ధనుష్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బీజేపీ చేవెళ్ళ మండల అధ్యక్షుడు మున్నూరు శ్రీకాంత్ , బిజెపి జిల్లా కార్యదర్శి వెంకట్ రెడ్డి, ధార్మిక పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకట్ రాంరెడ్డి, చేవెళ్ల మండల బిజెపి ప్రధాన కార్యదర్శి ఉమా శేఖర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, బాల కృష్ణ యాదవ్ అరవింద్ రెడ్డి సందీప్ గౌడ్, అమరేందర్ రెడ్డి అఖిలేశ్వర్ రెడ్డి, హరి, రాఘవేందర్ పాల్గొని శాలువాతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ధనుష్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని భవిష్యత్తులో ఉన్నతమైన పదవులు పొందాలని వారు ఆకాంక్షించారు..ఈ సందర్భంగా ధనుష్ రెడ్డి మాట్లాడుతూ. నా పుట్టినరోజు సందర్భంగా వివిధ మాధ్యమాలలో జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి బిజెవైఎం నాయకులు పాల్గొన్నారు.

## ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఎన్నిక

హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ తరపున ఘన సన్మానం



**పూడూరు మండలం (ప్రజా జ్యోతి )న్యూస్:** పరిగి నియోజకవర్గంలోని పూడూరు మండలానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి పరిగి మండల వ్యవసాయ సాంకేతిక నిర్వహణ సంస్థ చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ జిల్లా కార్యాలయంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి నేషనల్ సెక్రెటరీ శ్రీమతి జనగాం చందన వెంకటరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో అనుసంధానంగా పనిచేసే ఆత్మ కమిటీ చాలా కీలకమైంది అన్నారు. ఈ కమిటీకి నాయకత్వం వహించేందుకు శ్రీనివాసరెడ్డి ముందుకు రావడం మాకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తుంది అని అన్నారు. శ్రీనివాస్ రెడ్డి శ్రమ దృఢ సంకల్పం ద్వారా మండల వ్యవసాయ రంగం మరింత అభివృద్ధి చెందుతుంది అని ఆశాభావం వ్యక్తం చేశారు. సన్మాన కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ షా మొహమ్మద్ హుస్సేన్ , నదుల్ల వెంకట్ ముదిరాజ్ ,బుచ్చన్న జిల్లా ప్రధాన కార్యదర్శి, బి శివరాజ్ జిల్లా కార్యవర్గ సభ్యులు, సత్యనారాయణ రెడ్డి,జైపాల్ రెడ్డి,ఎంపీఎఫ్ రాములు, ఎండి గఫార్, కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు, నర్సింలు, శ్రీనివాస్, మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆత్మ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతుల బాగోగులే నా లక్ష్యం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకాన్ని రైతుల వరకు తీసుకెళ్లడమైన ప్రథమ కర్తవ్యం అని అన్నారు. ఈ సందర్భంగా నా నియమకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని అన్నారు.

## ప్రయాణికులకు ఉత్తమ సేవలు అందించాలి

శ్రీ వెంకటేశ్వర టూర్స్ అండ్ ట్రావెల్స్ ప్రారంభించిన

మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి





**మహేశ్వరం,ఆగస్టు 03,(ప్రజా జ్యోతి)** ప్రయాణికులకు ఉత్తమ సేవలు అందించాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో ఆర్కేపురం డివిజన్‌లో శ్రీ వెంకటేశ్వర టూర్స్ అండ్ ట్రావెల్స్ సంస్థను మాజీ మంత్రి, మహేశ్వరం శాసనసభ్యురాలు పి సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,"నూతనంగా ప్రారంభించిన ఈ ట్రావెల్స్ సంస్థ ప్రజలకు నాణ్యమైన, భరోసా గల సేవలందించాలన్న ఆకాంక్ష ఉందని యువత అభివృద్ధి దిశగా అడుగులు వేయడం ఎంతో అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమానికి ఆర్కేపురం డివిజన్‌కు చెందిన స్థానిక నాయకులు నియోజకవర్గం నలుమూలల నుంచి వచ్చిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీల నిర్వహణ అభినందనీయం

## కంటోన్మెంట్ సిఈఓ మధుకర్ నాయక్.



**తిరుమలగిరి/సికింద్రాబాద్ ఆగష్టు 3 (ప్రజాజ్యోతి)**మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మాస్టర్స్ అథ్లెటిక్స్ తెలంగాణ రాష్ట్ర స్థాయి చాంపియన్షిప్ పోటీల నిర్వహణ అభినందనీయమని కంటోన్మెంట్ బోర్డు సీఈఓ మధుకర్ నాయక్ అభినందించారు .రాష్ట్రస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ క్రీడాపోటీలను బోర్డు సిఈఓ,తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి,బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్,మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మర్రి లక్ష్మణ్ రెడ్డి లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్బంగా 30సంవత్స రాలు పైబడిన పురుషులు మహిళలకు నిర్వహించే ఈ పోటీలలో పాల్గొనడానికి వచ్చిన క్రీడాకారులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.క్రీడలకు వయసుతో సంబంధం లేదని ఆరోగ్యవంతమైన జీవితానికి క్రీడలు ఆడటం చాలా మంచిదని దీనివల్ల మానసిక ఉల్లాసంతో పాటు శారీరిక ఆరోగ్యం మరియు క్రీడా స్ఫూర్తి పెరుగుతాయని ఆయన వ్యాఖ్యానించారు.అనంతరం పలు క్రీడాపోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు పథకాలు ప్రధానం చేశారు.

**ఘనంగా శ్రావణ మాస ఉత్సవాలు.**

శ్రావణ మాస బోనాలు పురస్కరించుకుని కంటోన్మెంట్ 3వవార్డు అన్నానగర్ పోచమ్మ దేవాలయంలో బోర్డు మాజీ ఉపాధ్యక్షులు ప్రత్యేక పూజలు చేసారు.ఈ సందర్బంగా ఆయనకు ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేసి, ఆలయ కమిటీ సభ్యులు శాలువా,పూలమాలలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ప్రభుకుమార్ గౌడ్,కోశాధికారి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పండుగ సాయన్న జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

**పండుగ సాయన్న జీవిత చరిత్రను పాఠ్యాంశ పుస్తకాలలో చేర్చాలి**

**ట్యాంక్ బండ్ వద్ద పండుగ సాయన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి**

**బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్**



**హైదరాబాద్, ఆగస్ట్ 03 (ప్రజా జ్యోతి) :** బహుజన పోరాట యోధుడు పండుగ సాయన్న జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆగస్టు 8న డిల్లీలో జరిగే పండుగ సాయన్న జయంతి కరపత్రాన్ని అసిస్టెంట్ ప్రొఫెసర్ పెబ్బేటి మల్లిఖార్జున్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకుడు శివ ముదిరాజ్ ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ పండుగ సాయన్న విగ్రహాన్ని ట్యాంక్ బండ్ వద్ద ఏర్పాటు చేయాలన్నారు. పండుగ సాయన్న జీవిత చరిత్రను పాఠ్యాంశ పుస్తకాలలో చేర్చాలన్నారు. ఆగస్టు 8న గ్రామ గ్రామాన పండుగ సాయన్న జయంతి వేడుకలను బీసీలు ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.

## 5 వ సారి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యునిగా నాగారం గ్రామానికి చెందిన పల్నాటి యాదయ్య



**మహేశ్వరం, ఆగస్టు 03,(ప్రజా జ్యోతి)** భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ రంగారెడ్డి జిల్లా 17 వ మహాసభ మొయినాబాద్ అంజనీదేవి గార్డెన్ లో నిర్వహించారు.ఈ మహాసభ సందర్భంగా మహేశ్వరం మండలం నాగారం గ్రామానికి చెందిన పల్నాటి యాదయ్య ని 5 వ సారి జిల్లా కార్యవర్గ సభ్యునిగా ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా పాలమాకుల జంగయ్యని ముచ్చటగా మూడో సారి జిల్లా కార్యదర్శిగా ఎన్నిక అయ్యినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా పుస్తకాల నర్సింగరావు, యాదయ్య కి పి.పార్వతాలుకి నా తోటి కార్యవర్గ సభ్యులకు కౌన్సిల్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

# బర్త్ డే పార్టీలో డ్రగ్స్ కలకలం



**రైడ్ చేసి పట్టుకున్న స్పెషల్ టాస్కోఫర్స్ పోలీసులు**

**ఆరుగురి అరెస్ట్.. ఎన్ డీపీఎస్ కింద కేసు నమోదు**

**చేవెళ్ల, ఆగస్టు 03(ప్రజా జ్యోతి):** ఫామ్ హౌస్ లో మద్యం, డ్రగ్స్ పార్టీని స్పెషల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు భగ్నం చేశారు. ఎస్టీఎఫ్, ఎక్సైజ్ పోలీసుల వివరాల ప్రకారం.. ఆర్సీ పురం పరిధిలోని శ్వేత అపార్ట్ మెంట్లో నివాసం ఉంటున్న అభిజిత్ బెనర్జీ, మౌలాలి పరిధి మారుతి నగర్ లోని శ్రీనిలయ ఆపార్ట్ మెంట్ లో నివాసం ఉంటున్న గుండ సింప్సన్ రాడ్రిక్స్ , అత్తాపూర్ లో నివాసం ఉంటున్న పార్థ్ గోయల్, తిరుమలగిరి పరిధి ఆర్కే పురంలోని రోలింగ్ మెడోస్ ఆపార్ట్ మెంట్ లో నివాసం ఉంటున్న పల్లప్ప యశ్వంత్ రెడ్డి, బోరబండలోని స్వరాజ్ నగర్ లో ఉండే సిల్వెస్టర్ సావియో రాస్, నల్లకుంట పరిధి శంకర్ మఠ్ పక్కన పద్మకాలనీకి చెందిన డెన్నిస్ జోసెప్ తో పాటు నవీన్ సహదేవ్, ఇజాజ్ ఐటీ ఉద్యోగులు. ఇందులో శనివారం అభిజిత్ బెనర్జీ బర్త్ డే ఉండడంతో మొయినాబాద్ మండలం మేడిపల్లి గ్రామంలో ఉన్న సెరిన్ ఆర్చర్డ్స్ ఫామ్ హౌస్ ను బుక్ చేసుకున్నారు. మామూలు పార్టీ అయితే కిక్ ఎలా ఉంటుంది అనుకున్నారో ఏమో.. ఖరీదైన మద్యంతో పాటు డ్రగ్స్ కూడా తెప్పించారు. రాత్రి సమయంలో అక్కడికి చేరుకొని మద్యం తాగుతూ.. డ్రగ్స్ సేవిస్తూ ఎంజాయ్ చేస్తున్నారు. సమాచారం అందుకున్న హైదరాబాద్ ఎస్ టీఎఫ్ (స్పెషల్ టాస్క్ ఫోర్స్) సీఐ భిక్షపతి, ఎస్సై బాలరాజు సిబ్బందితో కలిసి ఆదివారం తెల్లవారుజామున 2.12 గంటలకు ఫామ్ హౌస్ పై దాడులు నిర్వహించి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. డ్రగ్స్ కిట్ తో పరీక్షలు నిర్వహించగా అందరికీ పాజిటివ్ వచ్చింది. వీరి నుంచి రూ. 2 లక్షల విలువైన 0.05 గ్రాముల ఎల్ ఎస్ డీ, 20.21 గ్రాముల హషీష్ తో పాటు బాలెంటైన్స్ బ్రాండ్ స్కాచ్ విస్కీ మూడు బాటిళ్లు, ఒక ఓపెన్ చేసిన జానీ వాకర్ బాటిల్, రూ.50 లక్షలు విలువైన మూడు లగ్జరీ కార్లు, ఐదు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులతో పాటు పామ్ హౌస్ యజమానిపైనా ఎన్ డీపీఎస్, ఎక్సైజ్ చట్టం కింద కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు. డ్రగ్స్, మద్యంతో పాటు ఆరుగురిని అరెస్ట్ చేసి చేవెళ్ల ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో అప్పుజెప్పామని, మరో ఇద్దరు నవీన్ సహదేవ్, ఇజాజ్ పరారీలో ఉన్నారని వెల్లడించారు. నిందితులను రిమాండ్ కు తరలించారు.

## శివాలయ పునర్నిర్మాణానికి భువనగిరి భాస్కర్ 50వేల విరాళం ప్రకటించారు




**షాబాద్ ఆగష్టు 3(ప్రజా జ్యోతి)** మన్మరి గ్రామంలో పురాతన శివాలయాన్ని పునర్ నిర్మించడం నాకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని మన్మరి గ్రామాభివృద్ధికి నా వంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటుంది అని తెలిపారు,జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, పుట్టి పెరిగిన ఊరికి ఎప్పటికి రుణపడి ఉండాలని చెప్పారు.

# శుభోదయ కాలనీలో ఫ్రెండ్ షిఫ్ డే వేడుకలు



**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 03 (ప్రజా జ్యోతి)** హయత్ నగర్ డివిజన్ పరిధి కుంట్లూరు రోడ్డు లోని శుభోదయ కాలనీలో ఫ్రెండ్ షిప్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలోని మహిళలు యువతులు, చిన్నారులు శుభోదయ కాలనీ పార్కులో ఒకరికొకరు ఫ్రెండ్ షిప్ డే శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా వారు ఆటపాటలతో కనువిందు చేశారు. ఏ బంధం లేనిది స్నేహబంధమని, నిరాశ నిస్పృహలో మనకు స్ఫూర్తి రగిలించేది, కష్టాలు చుట్టూ ముడితే అండగా నిలిచేది, నీకోసం నేనున్నాను అంటూ ఆత్మీయ భరోసా అందించేది స్నేహితుడే అని, మన ఇష్టాలని కష్టాలని పంచుకోవడానికి భగవంతుడు సృష్టించిన అద్భుతమైన అనుబంధమే స్నేహబంధమని ఈ సందర్భంగా వారు నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రేవతి, మిల్కీ, జెస్సీ, హర్షవర్ధన్, అక్షిత, తరుణ్, రిక్కీ, హర్ష బాబు, ధనుష్, వర్షిని, వర్షిత, ధనుష్ సాయి, సమస్య, మణి తదితరులు పాల్గొన్నారు.

# మైసమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ కార్యదర్శి యేలిమేటి అమరేందర్ రెడ్డి






**మహేశ్వరం, ఆగస్టు 03,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట మున్సిపాలిటీ బాలాపూర్ గ్రామంలో గౌడ్ సంఘం అధ్వర్యంలో మైసమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట, కంఠ మహేశ్వర స్వామి మూడో సంవత్సర వార్షిక ఉత్సవాలలో టీపీసీసీ కార్యదర్శి యేలిమేటి అమరేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంటెస్తెడ్ ఎమ్మెల్యే టీపీసీసీ కార్యదర్శి యేలిమేటి అమరేందర్ రెడ్డి,అధ్యక్షుడు ధనరాజ్ గౌడ్,రఘు గౌడ్,అరవింద్ గౌడ్,సురేష్ గౌడ్,కృష్ణ గౌడ్, ఆంజనేయులు,శ్రీనివాస్ పాల్గొనారు.

# అమ్మవారి దీవెనలు ఉంటే అన్ని సమకూరుతాయి

## గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

### అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పిస్తూ నిర్వహించుకునే వేడుక బోనాల పండుగ



**శేరిలింగంపల్లి, ఆగస్టు 03 (ప్రజాజ్యోతి):** గోపన్‌పల్లి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ చిత్తారమ్మ తల్లి దేవాలయం నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే శ్రీ రవికుమార్ యాదవ్,ఎంబీసీ ఛైర్మెన్ జెరిపేటి జైపాల్,సీనియర్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్. పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్న భక్తులు శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్‌పల్లి గ్రామంలో గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ చిత్తారమ్మ తల్లి దేవాలయంలో నిర్వహించిన శ్రావణ మాస బోనాల పూజ కార్యక్రమంలో తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, శేరిలింగంపల్లి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ ఎంబీసీ ఛైర్మెన్ జెరిపేటి జైపాల్, సీనియర్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వారిని పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ ని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి శాలువాతో సత్కరించారు. ఆలయ అర్చకులు వారికి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం దాదాపు మూడు వేల మంది భక్తులకు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ బోనాల ఉత్సవాల సందర్భంగా ప్రతి ఒక్కరికి అమ్మ వారి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటూ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు. శ్రావణ మాసం లో బోనాల పండుగను తెలంగాణ ప్రజలు ఎంతో భక్తితో నిర్వహిస్తారని తెలిపారు. మన సంస్కృతి,సంప్రదాయాలకు బోనాల పండుగ ఒక ప్రతీక. అమ్మవారి దీవెనల కోసం బోనమెత్తే ప్రతి ఆడబిడ్డ హిందూ సంస్కృతికి నిజమైన వారసురాలు. అమ్మవారికి నైవేద్యం సమర్పించి చీడ పీడల నుంచి మమ్మల్ని కాపాడు తల్లి అంటూ భక్తులు గ్రామ దేవతను మొక్కుకుంటూ ఘనంగా నిర్వహించే వేడుక బోనాలు అని అన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. శ్రీశ్రీ చిత్తారమ్మ తల్లి దయతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. బోనాల పండుగలో పాల్గొన్న భక్తులకు అయిన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో డివిజన్ ను అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని సీనియర్ నాయకులు,కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ అధ్యక్షులు, బీజేపీ పార్టీ నాయకులు దేవాలయ కమిటీ సభ్యులు ,భక్తులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# శంకర్ పల్లి హెచ్పి పెట్రోల్ బంక్ ప్రారంభించిన కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొండల్ రెడ్డి

**శంకర్ పల్లి ఆగస్టు 3 (ప్రజా జ్యోతి** శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని హెచ్పి పెట్రోల్ బంక్ ను ఆదివారం నాడు పున ప్రారంభించిన కొడంగల్ ఇంచార్జ్ ఎనుముల కొండల్ రెడ్డి రంగారెడ్డి జిల్లా గ్రంథాలయం చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ తో హెచ్పి పెట్రోల్ బంక్ ను ప్రారంభించరు. శంకర్పల్లి మున్సిపాలిటీ పరిధిలోని బుల్కాపురం గ్రామానికి చెందిన గుంతల దయాకర్ రెడ్డి నూతనంగా పెట్రోల్ బంకును పున నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కొడంగల్ ఇంచార్జ్ ఎనుముల కొండల్ రెడ్డి రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ రెడ్డి ఎలగంటి మధుసూదన్ రెడ్డితో ప్రారంభోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూవాహనదారులకు నాణ్యమైన ఇంధనాన్ని అందించాలని కోరారు. అనంతరం కారులో డీజిల్ పోయడం జరిగింది. పెట్రోల్ బంక్ యాజమాన్యం దయాకర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపి కాంగ్రెస్ పార్టీ నాయకులు తో ప్రారంభించారు... ఈ కార్యక్రమంలోని ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.







## వివిధ గ్రామాల ముదిరాజ్ సంఘం కమిటీల

# ఏకగ్రీవ ఎన్నిక

**గ్రామ కమిటీ అధ్యక్షులుగా డీల్లి శ్రీనివాస్ ముదిరాజ్**

**ముదిరాజ్ మహా సభ అధ్యక్షులు పిట్టల పాండు ముదిరాజ్**



**మహేశ్వరం,ఆగస్టు 03,(ప్రజా జ్యోతి):** కందుకూరు మండల ముదిరాజ్ మహా సభ అధ్యక్షులు పిట్టల పాండు ముదిరాజ్ ఆధ్వర్యంలో లేమూర్ గ్రామం ముదిరాజ్ సంఘం కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ముదిరాజ్ మహా సభ అధ్యక్షులు పిట్టల పాండు ముదిరాజ్ తెలిపారు. గ్రామ కమిటీ అధ్యక్షులు గా డీల్లి శ్రీనివాస్ ముదిరాజ్, జనరల్ సెక్రటరీ గా బుట్టి కృష్ణ, ముదిరాజ్ వైస్ ప్రెసిడెంట్ గా బుట్టి మహేందర్ ముదిరాజ్, ముదిరాజ్ యూత్ అధ్యక్షులు గా భాషమోని కిరణ్ ముదిరాజ్ నియమితులు కావడం జరిగింది. అగర్ మియా గూడ గ్రామం లో గ్రామ అధ్యక్షులు గా నీరటి పాండు ముదిరాజ్, ఉపాధ్యక్షుడిగా నీరటి గిరి ముదిరాజ్ ఎన్నుకోవడం జరిగింది.

సాయిరెడ్డి గూడ గ్రామ శాఖ అధ్యక్షులు గా గోరెంకాల నర్సింహా ముదిరాజ్,ఉపాధ్యక్ష్యలుగా మలదేవ్ పాండు ముదిరాజ్, జనరల్ సెక్రటరీ గోరెంకాల రామ కృష్ణ ముదిరాజ్ కోశాధికారి గడ్డగూటి శ్రీనివాస్ ముదిరాజ్, యూత్ అధ్యక్షులు తెరటి.బాలరాజ్ ముదిరాజ్ లను ఎన్నుకోవడం జరిగింది.

దాసర్ల పల్లి గ్రామ అధ్యక్షులు గా మీగడ శేఖర్ ముదిరాజ్, ఉపాధ్యక్షలుగా కుర్ణమోనిశ్రీనివాస్ ముదిరాజ్ లను ఎన్నుకోవడం జరిగింది.

ఉట్లపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు గా కందటి సత్తయ్య ముదిరాజ్ ను ఎన్నుకోవడం జరిగింది.

కటిక పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు గా నూకం సురేందర్ ముదిరాజ్ యూత్ అధ్యక్షులు గా ఎక్కల రమేష్ ముదిరాజ్, జనరల్ సెక్రటరీ గా బుర్రకాయల బాలకృష్ణ ముదిరాజ్, వైస్ ప్రెసిడెంట్ మేకం దనంజయ ముదిరాజ్,కోశాధికారి గా బూడిదబాలరాజ్ ముదిరాజ్ యూత్ జనరల్ సెక్రటరీ గా ఎడ్ల శివముదిరాజ్ లను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమం లో లిసీనియర్ మండల్ నాయకులు ఎడ్ల బాబు రావు ముదిరాజ్, కుర్ణమోని జయందర్ ముదిరాజ్, మాజీ మండల్ అధ్యక్షులు బుసరామోని అంజయ్య ముదిరాజ్, మండల్ మత్స్య శాఖ అధ్యక్షులు పూలగాజుల లింగం ముదిరాజ్, మండల్ జనరల్ సెక్రటరీ డీల్లి శ్రీధర్ ముదిరాజ్,కోర్మి సురేందర్ ముదిరాజ్, యూత్ అధ్యక్షులు కాకి మధు ముదిరాజ్ ఉపాధ్యక్షులు నల్లి సుదర్శన్ ముదిరాజ్, కోశాధికారి సన్నీళ్ల వెంకటేష్ ముదిరాజ్ సోషల్ మీడియా అధ్యక్షులు సన్నీళ్ల సత్యం ముదిరాజ్, మాజీ గ్రామ అధ్యక్షులు ఎడ్ల మహేందర్ ముదిరాజ్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ లు డీల్లి గణేష్ ముదిరాజ్,పోలేమెని అశోక్ ముదిరాజ్, భాషమోని యాదయ్య ముదిరాజ్, ఎడ్ల రాజ శేఖర్ ముదిరాజ్, నీరటి రవి ముదిరాజ్, ఎడ్ల నారాయణ ముదిరాజ్,నీరటి గణేష్ ముదిరాజ్,తేరేటి రవి ముదిరాజ్,మిగడ కృష్ణయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## మాజీ మేయర్ పారిజాత నర్సింహా రెడ్డి

# జన్మదిన వేడుకలు

**కేక్ కట్ చేసి వారి చిత్రపటాన్ని బహుమానంగా ఇచ్చిన ఎఐసిసి కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి**




**మహేశ్వరం, ఆగస్టు 03,(ప్రజా జ్యోతి):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి జన్మదిన సందర్భంగా ఎఐసిసి కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి బాలాపూర్ లోని వారి నివాసంలో వారిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి అనంతరం కేక్ కట్ చేసి వారి చిత్రపటాన్ని బహుమానంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, కొవ్వూరి రాకేష్, భాస్కర్ రెడ్డి, శేషాద్రి నగర్ కాలనీ సభ్యులు, సి.పి.ఎన్.ఆర్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఛలో ఢిల్లీ

**బీసీ 42శాతం రిజర్వేషన్లు సాధించే వరకు ఉద్యమిద్దాం**

**చేయి చేయి కలుపుదాం బీజేపీని మెడలు వంచుదాం**

**జంతర్ మంతర్ వద్ద జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలి**

**మహేశ్వరం ఇంచార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి**



**మహేశ్వరం, ఆగస్టు 03,(ప్రజా జ్యోతి):** ఈనెల 6న ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం పోరాడుదాం అని అన్నారు.తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన తీర్మానానికి చట్టబద్ధత కల్పించాలని అన్నారు. రాష్ట్రపతి ఆమోదం కోసం బీజేపీ కలిసిరావాలి కపట నాటకం ఆడకుండా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పార్టీలకు అతీతంగా అందరూ కలిసి రావాలని కెఎల్ఆర్ విజ్ఞప్తి చేశారు. ఈనెల 5న పార్లమెంటులో వాయిదా తీర్మానం, 6న మహాధర్నా, 7న రాష్ట్రపతిని కలిసి వినతిపత్రం సమర్పించాలని సీఎం రేవంత్ రెడ్డి సహా కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు నిర్ణయించారు.

## మైసమ్మ తల్లి నూతన విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి





**మహేశ్వరం, ఆగస్టు 03,(ప్రజా జ్యోతి):** మహేశ్వరం నియోజకవర్గంలో బడంగ్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బాలాపూర్ గౌడ సహకార సంఘం ఆధ్వర్యంలో శ్రీ సురమాంభ సమేత కంఠమహేశ్వర స్వామి వారి వార్షికోత్సవం శ్రీ వనం మైసమ్మ తల్లి నూతన విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, కళ్ళెం ఎల్లారెడ్డి, టేకుల సుధాకర్ రెడ్డి, ఇక్కే శ్రీనివాస్, నరహరి గౌడ్, గండికోట యాదయ్య, ధనరాజ్ గౌడ్, కృష్ణ గౌడ్, సురేష్ గౌడ్, అరవింద్ గౌడ్ గౌడ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా
# అన్ని ఏర్పాట్లు చేయాలి

**సూర్యగిరి ఎల్లమ్మ బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించాలి**

**శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన**

**మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి**





**మహేశ్వరం, ఆగస్టు 03,(ప్రజా జ్యోతి):** శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు.

మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి మహేశ్వరం శాసన సభ్యురాలు పి సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ తల్లి బోనాల ఉత్సవాల వాల్ పోస్టర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "బోనాల ఉత్సవాలు తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా, మన ఆధ్యాత్మిక, సాంప్రదాయ విలువలకు ప్రతిబింబంగా నిలుస్తున్నాయని ఈ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ తల్లి ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ రెడ్డిగళ్ల రత్నం,తుక్కుగూడ మున్సిపాలిటీ అధ్యక్షులు జిల్లాల లక్ష్మయ్య,తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ రెడ్డిగళ్ల సుమన్,మాజీ సర్పంచ్ బాట సురేష్,మాజీ ఎంపీటీసీ లింగం సురేష్, ఎరుకల నాగేష్ గౌడ్, బుచ్చిరెడ్డి, నరసింహ, అనిల్ గ్రామ పెద్దలు, గ్రామస్తులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అప్పోజిగూడ చత్రపతి శివాజీ యూత్ నూతన అధ్యక్షులుగా తలుగుల వినీత్

**ఉపాధ్యక్షుడు బత్తుల అరుణ్ కుమార్**



**మొయినాబాద్ :ఆగస్టు 3 (ప్రజా జ్యోతి ):** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అప్పోజిగూడ వార్డ్ లో ఆదివారం ఉదయం ఛత్రపతి శివాజీ యువజన సంఘం కొత్త అధ్యక్షుడిని ప్రజాసౌమ్య ఓటింగ్ పద్దతిలో ఎన్నికలు గ్రామ యూత్ నిర్వహించారు, ఇందులో అధ్యక్షునిగా ఎన్నుకున్నారు, ఈ సందర్భంగా చత్రపతి శివాజీ మాజీ అధ్యక్షులు కల్లెంల జగపతి యాదవ్ మాట్లాడుతూ... నూతనంగా ఎన్నికైన అధ్యక్షుల నాయకత్వంలో అప్పోజిగూడ గ్రామ యువత మరింత ఐక్యంగా, శక్తివంతంగా ముందుకు సాగుతుందని మాజీ అధ్యక్షులు కల్లెంల జగపతి అన్నారు,

వారి సేవా దృక్పథం, మీ అంకితభావం గ్రామ అభివృద్ధికి మార్గదర్శకంగా నిలుస్తుందని ,అందరిని కలుపుకొని వెళ్లాలని చెప్పారు, ఈ కార్యక్రమంలో బాలరాజ్,మహేందర్,కోటే రాజు,శ్రీకాంత్,నగేష్,శ్రావణ్,కుమార్,శ్రీకాంత్,సురేష్,నరేందర్, చిరంజీవి,హరి యువకులు, పాల్గొన్నారు.

## నూతనంగా జిమ్ ప్రారంభం

**మొయినాబాద్: ఆగస్ట్ 3( ప్రజా జ్యోతి ):** మొయినాబాద్ మండల పరిధిలోని వెంకటపూర్ గ్రామానికి చెందిన యువకులు పవన్ రెడ్డి, విజయ్ కాంత్, ఆదివారం ఉదయం నూతనంగా జిమ్ కావేలిగూడ గూడా చౌరస్తాలో ప్రారంభించారు, రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కౌకుంట్ల రాజేందర్ గౌడ్ నూతనంగా ఏర్పాటుచేసిన యువకులకు శాలువాతో సన్మానం చేసి, శుభాకాంక్షలు తెలియజేశారు, దొడ్డి సాయికుమార్, అఖిల్ తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు,



## రాజ్యాధికార సాధనకై బీసీలంతా సంఘటితం కావాలి

**రాష్ట్ర ప్రచార కార్యదర్శి కొంపోజు నరహరిచారి**

**చౌదర్పల్లిలో ఎంఏఎస్ఎస్ జెండా ఆవిష్కరణ**



**యాచారం, ఆగస్టు 03 (ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని చౌదర్పల్లిలో ఆదివారం మన తెలంగాణ సాధన సమితి ఎంఏఎస్ఎస్ గ్రామ శాఖ అద్యక్షులు పోలోజు నర్సింహాచారి ఆధ్వర్యంలో ఎంఏఎస్ఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రచార కార్యదర్శి కొంపోజు నరహరి చారి మాట్లాడుతూ.. బీసీల జనాభాకు అనుగుణంగా రాజ్యాధికారం అందటం లేదని, వెనుకబడిన బీసీ కులాలు రాజ్యాధికారం పొందేల చేయడమే మన ఆలోచన సాధన సమితి లక్ష్యం అని అన్నారు. బీసీలంతా ఏకతాటిగా సంఘటితమై ఉంటూనే ఐక్యంగా కలసికట్టుగా రాజ్యాధికారం సాధించుకునే వరకు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వాలు ఎన్ని మారినా నాటి నుంచి బీసీలు అన్నింటిలో వివక్షకు గురవుతూనే ఉన్నారని అన్నారు. బీసీల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు కృషి చేస్తూ రాజ్యాధికారం సాధిస్తామన్నారు. కార్యక్రమంలో కటకం నర్సింహా, కొంపోజు జంగాచారి గ్రామ శాఖ ప్రచార కార్యదర్శి నాగార్జున శ్రీనివాస్ చారి, కార్యదర్శి గౌర శ్రీశైలం, సంగం బిక్షపతి, ఎడ్లకాడి నరసింహ తదితరులు హాజరైనారు.